TIMES OF VARTHA (16-06-24)fF_times of varha main (13-2).qxd 6/16/2024 6:27 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | ఆదివారం, 16 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 333 | పేజీలు 06 | వెల : 6/-


# మేడిగడ్డ కేసీఆర్ ప్రణాళికే

**మా రిపోర్టును పట్టించుకోలేదు**

**తుమ్మడిహెట్టి వద్దప్రతిపాదిస్తే పక్కన పడేశారు**

**ఘోష్ కమిషన్‌కు రిటైర్డ్ ఇంజినీర్ల నివేదిక**

**కాళేశ్వరంపై విచారణ వేగవంతం**

**పిలిస్తే ఎవరైనా రావాల్సిందే :కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్ చైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మేడిగడ్డ వద్ద బ్యారేజీ నిర్మించాలన్నది కేసీఆర్ ప్రణాళికేనని రిటైర్డ్ ఇంజినీర్ల కమిటీ కాళేశ్వరం జ్యుడీషియల్ కమిషన్‌కు నివేదిక సమర్పించింది. ఈ నివేదికలో కీలక అంశాలను ప్రస్తావించింది. తుమ్మిడిహెట్టి దగ్గర తాము ప్రతిపాదించినా వద్దని పక్కన పడేశారని తెలిపింది. రిపోర్టును అప్పటికే సాగునీటిశాఖ మంత్రి, సీఎం కేసీఆర్‌కు అందించినా సంతకం చేయలేదని ఇంజినీర్లు తెలిపారు. ఈ మేరకు అప్పుడు ప్రతిపాదించిన నివేదికను రిటైర్డ్ ఇంజినీర్లు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌కు అందజేశారు. అనంతరం పీసీ ఘోష్ మీడియాతో చిట్‌చాట్ చేశారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం సబ్‌కాంట్రాక్టర్లను గుర్తించే పనిలో ఉన్నామని తెలిపారు. ఆయా సంస్థలకు సంబంధించిన సమాచారాన్ని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ నుంచి తీసుకుంటామని చెప్పారు. ఆయా కంపెనీల ఖాతాలు, బ్యాంకు స్టేట్‌మెంట్లు పరిశీలిస్తే ఎంత మొత్తం చేతులు మారిందనేది తెలుస్తుందని చెప్పారు. అసిస్టెంట్ ఇంజినీర్లను విచారణకు పిలవాలా ? వద్దా ? అనే అంశంపై కసరత్తు చేస్తున్నట్టు చెప్పారు.

మిగతా 6లో..



# మీ కమిషనే చట్ట విరుద్ధం..

- మీకు విచారణార్హత లేదు
- నిష్పాక్షికత కనిపించట్లేదు.. బాధ్యతల నుంచి తప్పుకోండి
- విచారణ పూర్తి కాకుండానే తీర్పు ఇచ్చినట్లు మీ మాటలున్నాయి
- రాజకీయ కక్షతో మమ్మల్ని అప్రతిష్ట పాల్జేయడానికే కమిషన్ ఏర్పాటు
- జస్టిస్ నర్సింహా రెడ్డికి మాజీ సీఎం కేసీఆర్ 12 పేజీల ఘాటు లేఖ
- మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని వ్యాఖ్య



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

“గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నివేదిక ఇవ్వాలన్న అభిప్రాయంతోనే మీరు మాట్లాడుతున్నట్లు స్పష్టమవుతోంది. ఇప్పటికే తప్పు జరిగి పోయినట్లు.. ఇక ఆ తప్పు వల్ల జరిగిన ఆర్థిక నష్టాన్ని లెక్కించడం మాత్రమే మిగిలి ఉందన్నట్లు మీ మాటలు స్పష్టం చేస్తున్నాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పని చేసి పదవీ విరమణ చేసినప్పటికీ మీ తీరు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉంది” అంటూ విద్యుత్తు ఒప్పందాలపై విచారణ చేస్తున్న కమిషన్ చైర్మన్ జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి తీరును మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో తప్పుబట్టారు. మీ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదని స్పష్టమవుతోందని దుయ్యబట్టారు. అసలు మీ కమిషన్ ఏర్పాటే చట్ట విరుద్ధమని, మీరు విచారణ చేయడం కూడా చట్ట విరుద్ధమేనని, అందుకే విచారణ కమిషన్ బాధ్యత నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలని వ్యాఖ్యానించారు. ఛత్తీసగఢ్‌తో విద్యుత్తు ఒప్పందం, పోటీ బిడ్డింగ్ లేకుండా యాదాద్రి ప్లాంట్ నిర్మాణం, కాలం చెల్లిన టెక్నాలజీతో భద్రాద్రి పవర్ ప్లాంట్ నిర్మించారంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం జస్టిస్ ఎల్. నర్సింహారెడ్డి కమిషన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. విచారణలో భాగంగా మాజీ సీఎం కేసీఆర్‌కు కమిషన్ నోటీసులు జారీ చేసింది. ‘ఆయా అంశాల్లో మీ పాత్ర ఏమిటో లిఖితపూర్వకంగా వివరాలు అందించాలి. రికార్డులన్నీ పరిశీలిస్తుంటే ఆ నిర్ణయాలన్నీ మీరే తీసుకున్నట్లు కనిపిస్తోంది’ అని ఆ నోటీసుల్లో కమిషన్ పేర్కొంది కూడా. ఆ సందర్భంగా జస్టిస్ నర్సింహా రెడ్డి విలేకరుల సమావేశంలోనూ మాట్లాడారు. ఈ నేపథ్యంలోనే, కమిషన్ ఇచ్చిన గడువు రోజైన శనివారం జస్టిస్ నర్సింహా రెడ్డికి కేసీఆర్ 12 పేజీల లేఖ రాశారు. ఆయన తీరుపై తీవ్రస్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేశారు. తన నిర్ణయాలను సమర్థించుకుంటూనే కనీస అవగాహన లేకుండా మాట్లాడారంటూ జస్టిస్ నర్సింహా రెడ్డిపై ఎదురు దాడి చేశారు. రాజకీయ కక్షతోనే విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేశారని ఆక్షేపించారు. “ఇరుపక్షాల మధ్య ఒక వివాదం తలెత్తినప్పుడు, మధ్యవర్తిగా నిలిచి, అసలు నిజాన్ని నిగ్గు తేల్చాల్సిన బాధ్యత మీది. అన్ని విషయాలను అన్ని కోణాల్లో సమగ్రంగా పరిశీలించి, పూర్తి నిర్ధారణకు వచ్చిన తర్వాత డాక్యుమెంటరీ ఎవిడెన్స్ (పత్రాలతో కూడిన సాక్ష్యాలతో)తో బాధ్యులకు మాత్రమే నివేదిక ఇవ్వాల్సిన గురుతరమైన బాధ్యత మీది. కానీ, మీ వ్యవహారశైలి అట్లా లేదని చెప్పడానికి చింతిస్తున్నా” అంటూ

మిగతా 6లో..




# ప్రక్షాళన షురూ..





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణలో 20 మంది ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేస్తూ.. ఆయా జిల్లాలకు కొత్త కలెక్టర్లను నియమించింది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన తరువాత కొద్ది రోజులకు తాత్కాలిక బదిలీలను మాత్రమే చేపట్టి గత ప్రభుత్వ హయాంలో కీలక స్థానాల్లో ఉన్నవారిపై బదిలీ వేటు వేసింది. అనంతరం లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఆ ప్రక్రియను తాత్కాలికంగా వాయిదా వేసుకోవడం జరిగింది. ఎన్నికలు ముగియడంతో ప్రభుత్వం పరిపాలనపరమైన ప్రక్షాళనలో భాగంగా పెద్ద ఎత్తన మార్పులు చేర్పులకు శ్రీకారం చుట్టింది. ప్రస్తుతం జరిగిన జిల్లా కలెక్టర్ల బదిలీలు మాత్రమే కాకుండా త్వరలో సీనియర్ ఐఏఎస్ అధికారుల ట్రాన్స్‌ఫర్లు కూడా ఉంటాయని ప్రచారం జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలలోని ప్రక్షాళన దిశగా మరింత వేగవంతమైన అడుగులు ముందుకు వేసే అవకాశాలున్నాయి. రెండు మూడు రోజుల్లో సీనియర్ ఐఏఎస్ అధికారుల బదిలీల ప్రక్రియను చేపట్టేందుకు రంగం సిద్ధం చేస్తున్నారని సమాచారం. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికల జరగనున్న నేపథ్యంలో ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలోని లబ్ధిదారులకు పూర్తిగా అందేలా.. మెరుగైన పనితీరు ఉన్న ఐఏఎస్‌ల సేవలు వాడుకోవాలని సిఎం భావిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే సీనియర్ ఐఏఎస్ అధికారుల పనితీరుకు సంబంధించి ఒక నివేదికను సిఎం రేవంత్ రెడ్డి తెప్పించుకున్నారని సమాచారం. రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఐఏఎస్ అధికారుల బదిలీలను చేపట్టడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చకు దారితీసింది. శనివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జారీ చేసిన ఉత్తర్వుల్లో జిల్లా కలెక్టర్లుగా బదిలీ అయిన అధికారుల వివరాలు ఇలా ఉన్నాయి.

మిగతా 6లో..

# కెనడాతో భారత్ మ్యాచ్ రద్దు



హైదరాబాద్ :

కెనడా భారత్ జట్ల మధ్య శనివారం జరగాల్సిన గ్రూప్‌ఎ మ్యాచ్ వర్షం వల్ల రద్దయ్యింది. ఈ గ్రూప్ నుంచి భారత్‌తో పాటు ఆతిథ్య అమెరికా టీమ్ సూపర్8కు అర్హత సాధించాయి. మ్యాచ్ ఆరంభానికి ముందు భారీ వర్షం కురిసింది. దీంతో సెంట్రల్ పార్క్ స్టేడియం మొత్తం చిత్తడిగా మారింది. ఎడతెరిపి లేకుండా కురిసిన కుండపోత వర్షంతో స్టేడియం తడిసి ముద్దయ్యింది. మైదానం మొత్తం వర్షం నీరుతో నిండిపోయింది. తర్వాత వర్షం తగ్గుముఖం పట్టినా ఫలితం లేకుండా పోయింది. ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారడంతో కనీసం టాస్ కూడా వేయకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. ఫ్లోరిడా వేదికగా జరగాల్సిన ఈ మ్యాచ్‌ను చూసేందుకు అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. కానీ వర్షం వీరి ఆశలపై నీళ్లు చల్లింది. భారీ వర్షం వల్ల మైదానం చెరువును తలపించింది. అయిత్ స్టేడియాన్ని మ్యాచ్‌కు సిద్ధం చేసేందుకు గ్రౌండ్ సిబ్బంది చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. పలు సార్లు మైదానాన్ని పరిశీలించిన అంపైర్లు చివరికీ మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించారు. దీంతో భారత్, కెనడా జట్లకు చెరో పాయింట్ లభించింది.

# త్వరలో 531 వైద్య పోస్టులు భర్తీ



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిన రాష్ట్ర ప్రభుత్వం వివిధ ఆసుపత్రులు, విభాగాల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీపై దృష్టి సారించింది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనపర్చుతున్నారు. ప్రతి వర్షాకాలం రాష్ట్రంలో డెంగీ, ఇతర విష జ్వరాలు ప్రబలుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. దీంతో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్ నర్సుల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ల విడుదలకు రంగం సిద్ధమైంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సి) సివిల్ అసిస్టెంట్ సర్జన్ల కొరత ఎక్కువగా ఉంది. ఈ సమస్యను అధిగమించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకుగానూ 531 సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర వైద్య ఆరోగ్య సేవల నియామక బోర్డు (ఎంహెచ్‌ఎస్ ఆర్‌బి) త్వరలోనే ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనుంది. నియామకాల అనంతరం ఆయా పీహెచ్‌సిల్లోని డిమాండ్‌కు అనుగుణంగా సర్జన్లను నియమించనున్నారు. వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించే ల్యాబ్ టెక్నీషియన్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో 193 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి తెలంగాణ వైద్య విధాన పరిషత్ త్వరలోనే నోటిఫికేషన్ జారీ చేయనుంది. అలాగే వివిధ ఆసుపత్రుల్లో రోగులకు సేవలు అందించే స్టాఫ్ నర్సుల పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు 31 స్టాఫ్ నర్సుల పోస్టుల భర్తీకి ఎంహెచ్‌ఎస్‌ఆర్‌బి నోటిఫికేషన్ జారీ చేయనుంది.

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
16-06-2023



# శాంతియుతంగా బక్రీద్ పండగను జరుపుకోవాలి

### బోధన్ ఏసీపీ శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బక్రీద్ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ సూచించారు. శనివారం బోధన్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో సీఐ వీరయ్య ఆధ్వర్యంలో పట్టణంలోని మత పెద్దలతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిగా పాల్గొన్న ఏసీపీ శ్రీనివాస్ మాట్లాడారు. బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవడానికి తమ వంతు కృషి చేస్తామని మతాల పెద్దలు తెలిపారన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ తమ పండుగలను ప్రశాంత వాతావరణంలో సామరస్య పూర్వకంగా, ఘనంగా జరుపుకోవాలని సూచించారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని గోవులను, లేగదూడలను అక్రమ రవాణా చేయొద్దని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని వర్గాల ప్రజలు, ప్రజాప్రతినిధులు శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు. ఎలాంటి అసాంఘిక సంఘటనలు జరగకుండా పెద్ద ఎత్తున పోలీస్ బలగాలను మోహరిస్తునట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ రామారావు, ఏఎస్ఐ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం..

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



వాసవి, వనిత క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో శనివారం బోధన్ పట్టణంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ కొనకల కృష్ణ సత్య ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. వాసవి క్లబ్ సేవలు మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహించే డాన్ టూ డాస్క్ సూర్యోదయ అస్తమాన వరకు మానవ సేవలు కార్యక్రమం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ మకరంద జాంకర్ వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎముకల దృఢత్వ పరీక్షలు, రక్త పరీక్షలు, చక్కెర వ్యాధి, కొలెస్ట్రాల్, హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం శ్రీ నగరేశ్వర, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మొక్కలు నాటారు. ఇంటర్నేషనల్ అడిషనల్ ట్రెజరర్ కొత్త రవీందర్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మహాజన్ రాణి, గాదే సుదర్శన్ గుప్తా, బెజగం సతీష్, జోన్ చైర్ మెన్ బొంపల్లి రాజు, బోధన్ వాసవి క్లబ్ కార్యదర్శి డాక్టర్ సూర్యరావు, వాసవి క్లబ్ అధ్యక్షురాలు డాక్టర్ శాంతిశ్రీ, కోశాధికారి చకిలం రాజశ్రీ, కార్యదర్శి డాక్టర్ అంజలి జాంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మర్రి రాఘవయ్య జన్మదిన వేడుకలు

### రక్తదాన శిబిరం నిర్వహించిన కార్మికులు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



ఎన్ఎఫ్ఐఆర్ జనరల్ సెక్రటరీ, ఎస్ఇఆర్ఇఎస్ జనరల్ సెక్రెటరీ డాక్టర్ మర్రి రాఘవయ్య 89 వ పుట్టినరోజు జన్మదిన వేడుకలు మధిర బ్రాంచ్ కార్మికులు ఆధ్వర్యంలో బోనకల్ రైల్వే స్టేషన్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ విజయవాడ వారు నిర్వర్తించిన రక్తదాన శిబిరానికి సుమారు 50 మంది కార్మికులు హాజరై ప్రియతమ నాయకుడు మర్రి రాఘవయ్య ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, పలువురి జీవితాలను నిలబెట్టడానికి ముఖ్యమైన రక్తాన్ని వారు దానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ.డి. ఏ.ఎన్ మధిర మరియు భద్రాచలం రోడ్ సెక్రటరీ జేమ్స్ పాల్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర బ్రాంచ్ సెక్రటరీ అనిల్ కుమార్ చైర్మన్ కాశిరెడ్డి మిగిలిన ఆఫీస్ బేరర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# చిన్న మండవలో కేక్ కట్



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి వర్యులు మల్లు విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా చిన్న మండవ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు ఇంటి దగ్గర కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి మండల ముఖ్య నాయకులు మదుపల్లి భాస్కర్ గౌడ్, కొప్పుల గోవిందరావు, సీతారామయ్య , చిన్నమండవ అధ్యక్షులు పర్చగాని వెంకట్రాములు , మాజీ సర్పంచ్ పర్స రామచంద్ర రావు, డోకుపర్తి గోపాలరావు, వల్లపట్ల రమేష్, మోచర్ల చంద్రశేఖర రావు, పర్చగాని సతీష్, పర్చగాని ఏడుకొండలు, పర్చగాని తిరుపతి, పర్చగాని సీతయ్య, పర్చగాని తిరుపతిరావు, మొగిలి వెంకటేశ్వర్లు, బండి అప్పారావు, యార్లగడ్డ వెంకటేశ్వర్లు, మద్దెల అంజయ్య, పర్చగాని రాము, గుండ్ల రాము, గుండ్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యువత ఉన్నత లక్ష్యాలతో భవిష్యత్తును దిద్దుకోవాలి

### రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి: నేటి యువతరం అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ, మంచి మార్గాన్ని ఎంచుకొని, ఉన్నతమైన లక్ష్యాన్ని ఎన్నుకొని, విజయాలను అందుకుంటూ, ఉన్నత శిఖరాలు అధిరోహిస్తూ, భవిష్యత్తును చక్కగా తీర్చిదిద్దుకోవాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐ జి సూచించారు. జిల్లాలోని కోటపల్లి పోలీస్ స్టేషన్లో శనివారం చెన్నూరు రూరల్ సర్కిల్ పరిధిలోని కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని యువకులకు ప్రజలకు పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి, పోలీసులు ఉండేది మీకోసం, మీ భద్ర కోసమే అని నమ్మకం కలగడం కోసం, ప్రజా శ్రేయస్సే పోలీసుల ధ్యేయమని ప్రజలకు తెలిసేలా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుత పరిస్థితులు, సౌకర్యాలు ఎన్నో మెరుగుపడ్డాయని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత చెడు మార్గాల వైపు మరలకుండా, వారితో మమేకమై, కమ్యూనిటీ పోలీసుల భాగంగా వివిధ కార్యక్రమాలు పోలీస్ శాఖ తరపున నిర్వహిస్తున్నమని గుర్తు చేశారు. యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా, మంచి లక్ష్యంతో ప్రయత్నం చేసినప్పుడు తప్పక విజయం లభిస్తుందని తెలిపారు. అదేవిధంగా యువతరం క్రీడల్లో రాణించి, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, క్రీడలతో మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వం కలగడంతో పాటు స్పోర్ట్స్ కోటలో సైతం ఉద్యోగాలకు ఎంపిక అవకాశం ఉంటుందన్నారు. పోలీస్ శాఖ తరపున యువతకు ఎల్లవేళలా సహకరించి, ప్రోత్సహిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా చెడు అలవాట్లు వల్ల కలిగే నష్టాలు, విద్య, ఉద్యోగ సాధన చేయవలసిన కృషి, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ రూల్స్ తదితర విషయాలపై కళాబృందం పాటలతో అవగాహన కల్పించారు. అనంతరం చెడు అలవాటులకు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉంటామని, సత్ప్రవర్తనతో నడుచుకుంటూ, అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తామని యువకులచే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కోటపల్లి, నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల యువతకు వాలీబాల్, క్రికెట్ కిట్లు, జెర్సీ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ఐపీఎస్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, చెన్నూరు రూరల్ సిఐ సుధాకర్, ఎన్ఐబి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కోటపల్లి ఎస్ఐ రాజేందర్, నీల్వాయి ఎస్ఐ శ్యామ్ పటేల్, పోలీస్ సిబ్బంది, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ వర్సిటీ మంజీరా బాయ్స్ హాస్టల్లో సాంబార్‌లో పురుగుల కలకలం..

### హాస్టల్ వార్డెన్ నిర్లక్ష్య వైఖరికి.. జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యుల నిరసన..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కుక్కట్ పల్లి జేఎన్టీయూహెచ్ వర్సిటీ మంజీరా బాయ్స్ హాస్టల్లో శనివారం మధ్యాహ్నం విద్యార్థులు భోజనం చేస్తున్న సమయంలో తినే సాంబార్ లో పురుగులు రావడంతో అక్కడే ఉన్న మెస్ ఇంచార్జ్ కు తెలిపారు కానీ వారు స్పందించకపోవడంతో విద్యార్థులు తమ తోటి విద్యార్థి సంఘాలకు తెలిపారు. దానితో ఆగ్రహం చెందిన జేఎన్టీయూ ప్రొటెక్షన్ ఫోర్స్ సభ్యులు నిరసనకు దిగారు. ఇది తెలుసుకున్న మంజీరా హాస్టల్ వార్డెన్ ప్రొఫెసర్ దర్గా కుమార్ హాస్టల్ కు విచ్చేసి తనకు ఏమి సంబంధం లేనట్టు వెళ్లిపోవడంతో అక్కడే నిరసన తెలుపుతున్న విద్యార్థులు ఆగ్రహం చెంది తాను వెళ్లే వాహనానికి అడ్డుపడి ప్రశ్నించడంతో దీనికి నేను ఏమి చేయలేను అంటూ చేతులు దులుపుకొని వెళ్లిపోయే ప్రయత్నం చేశారు. విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్, గాదె పవన్ మాట్లాడుతూ తినే ఆహారంలో పురుగులు రావడం ఏంటి అని ఆగ్రహ వ్యక్తం చేశారు. సాంబార్లో పురుగు వచ్చిందని కేర్ టేకర్ దగ్గరికి వెళ్లి చెప్పిన అతను ఆ ప్లేట్ ని తీసుకొని డస్ట్ బిన్ లో పడేశాడు అని మండిపడ్డారు. హాస్టల్ వార్డెన్ వచ్చి మాకు ఎలాంటి సమాధానం చెప్పకుండా సమస్యను పక్కదారితో పట్టించే ప్రయత్నం చేశారు అని చెప్పారు. మాకు సమాధానం చెప్పలేని వార్డెన్ మాకు వద్దు వార్డెన్ వెంటనే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. ఇది తెలుసుకున్న ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.వి నరసింహారెడ్డి హాస్టల్ కి విచ్చేసి అక్కడే నిరసన తెలుపుతున్న విద్యార్థులతో మాట్లాడి కేర్ టెకర్ నీ ఆరా తీశారు. ఇలాంటి సమస్యలు మళ్లీ రాబోయే రోజుల్లో జరగవు అని హామీ ఇవ్వడంతో విద్యార్థులు వెనక్కి తగ్గారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బ్రహ్మం ,శివారెడ్డి ,సాయికుమార్ అర్జున్, రంజిత్ ,చందు ,ఆదిత్య అనీష్ ,అఖృత్ , అరవింద్ ,ప్రేమ్ కుమార్ సిద్ధార్థ ,రోహిత్ రెడ్డి ,సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎకో క్లబ్ లో భాగంగా మొక్కలను నాటుతున్న హెచ్.ఎం రెహమాన్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక జెడ్పిహెచ్ఎస్ చిన్నగూడూరులో ఎకో క్లబ్ కార్యక్రమంలో భాగంగా ప్లాంటేషన్ లో పాల్గొన్న ఎంపీడీవో రామారావు,ఎంపీవో యాకయ్య,ఏపీవో మాధవి, ఇన్చార్జి హెచ్.ఎం ఎం.ఏ రెహమాన్ ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ భావితరాలకు స్వచ్ఛమైన గాలి, నీరు అందించాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు.మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది సుగుణాకర్, నాగేశ్వర్‌రావు, సతీష్, పుష్పలీల, సోని, సతీష్ కుమార్,నాగుల్ మీరా,శ్రీలత విద్యార్థులు పాల్గొన్నారు.



# జగన్నాధపురంలో పాలాభిషేకం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున ఆధ్వర్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు బట్టి విక్రమార్క 63వ పుట్టినరోజు సందర్భంగా జగన్నాధపురం గ్రామంలో భట్టి చిత్రపటానికి పాలాభిషేకం చేసి, ఘనంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో బందెల మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి పాదయాత్ర చేసి. రాష్ట్రంలోనే ఉన్నతగా మధిర నియోజకవర్గం అభివృద్ధి చేస్తున్న మన నాయకులు అన్నారు. రాష్ట్రాన్ని తన ప్రణాళికలతో అభివృద్ధి తో ముందుకు తీసుకెళుతున్నారు. ప్రజాపాలనతో ప్రజలుప్రేమను పొందుతూ నిరంతర శ్రామికుడు వలె తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో మండల మహిళా అధ్యక్షురాలు తోటకూర ప్రగతి, తాళ్లూరి రమేష్,ఆరువురి వెంకటేశ్వర్లు గంటల కిరణ్. తాళ్లూరి రమేష్ వజ్రాల వెంకటేశ్వర్లు ,గమ్మిడి శీను, గమ్మిడి ప్రసాద్ ,కొత్తపెల్లి నరసయ్య ,లింగం నాగయ్య, సామినేని రామయ్య .అలవాల వెంకటేశ్వర్లు ,పరిటాల గోపి, సైదా,ఎర్రమల రాము,తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ పథకానికి శ్రీకారం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



ప్రతిభ కలిగిన నిరుపేద విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో నాణ్యమైన విద్యనందించేందుకు ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ పథకానికి శ్రీకారం చుట్టిందని కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. శనివారం రోజున మెదక్ సమీకృత కలెక్టరేట్ సమావేశ హాలులోజిల్లాలో బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రవేశా ల కోసం1వ తరగతి 5వ తరగతిలో ప్రవేశాలకు లాటరీ ద్వారా ఎంపిక ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ విద్యార్థులు తల్లిదండ్రుల సమస్యల నిర్వహించినట్లు తెలిపారు. నిరుపేదలైన షెడ్యూల్డ్ కులముల విద్యార్థినీ, విద్యార్థుల కు ఉన్నత విద్యను అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని అందరు సద్వినియోగం చేసుకొని మంచి విద్యా బుద్ధులతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖా ఆధ్వర్యములో బెస్ట్ అవైలబుల్ పాఠశాల లో ప్రవేశాల కోసం 01 వ తరగతి నందు 59 మంది (నాన్ రేసిడేన్షియాల్) 5 తరగతి (రేసిడేన్షియాల్) 61 మంది విద్యార్థుల ఎంపికను విద్యార్థుల తల్లి దండ్రుల సమక్షంలో లక్కి డిప్ ద్వార ఎంపిక చేయడం జరిగిందన్నారు. పేద విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ పతకములో విద్యార్థులకు ఇంగ్లీష్ మీడియం లో పూర్తి స్థాయిలో ఉచితంగా విద్యను భోదించడం తో పాటు "వారికీ అవసరమయిన భోజన, వసతి సౌకర్యాలను కూడా ఉచితంగా కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిక అయిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాదించి సమాజంలో ముందు స్థానంలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్ కులాల నిర్వహణ అధికారి విజయలక్ష్మి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
16-06-2023


# సింగరేణి పరిరక్షణ, కార్మిక హక్కుల కొరకు పోరాటం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:





సింగరేణి పరిరక్షణ, కార్మికుల హక్కుల రక్షణ కొరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఎల్లవేళలా పోరాటం చేస్తుందని యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్య నారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు తెలిపారు. శనివారం ఏరియాలోని కేకే 5 గనిపై నిర్వహించిన ద్వార సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సింగరేణికి 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు లక్ష్యాన్ని అధిగమించిన కార్మికులందరికీ అభినందనలు తెలియజేశారు. సింగరేణి కార్మికులు సమిష్టి కృషితో లాభాల్లోకి తెస్తుంటే, యాజమాన్యం మాత్రం కార్మికుల సంక్షేమాన్ని, రక్షణను విస్మరిస్తూ, కార్మికుల సంక్షేమం, రక్షణ విషయంలో అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా యాజమాన్యం తన వైఖరిని మార్చుకొని, కార్మిక సంక్షేమం, రక్షణ విషయంలో ముందుండాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో భూగర్భ గనులు ఒక్కొక్కటిగా మూతపడుతుంటే యాజమాన్యం చోద్యం చూస్తుందని మండిపడ్డారు. ఎలాంటి బొగ్గ ఉత్పత్తి చేయకపోగా గత పది సంవత్సరాలు నుండి నష్టం వస్తున్నప్పటికీ ఏరియాలోని శాంతిఖని గనిని ఇంకా కొనసాగిస్తూ, సంస్థకు ఆర్థికంగా నష్టం వాటిల్లేలా యాజమాన్యం వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం కళ్ళు తెరిచి, కొత్త భూగర్భ గనులను ప్రారంభించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గత రెండు సంవత్సరాల నుండి కార్మికులకు అందజేయాల్సిన సిఎంపిఎఫ్ చిట్టీ లు ఇవ్వడం లేదని, దీనికి పూర్తి బాధ్యత జిఎం కార్యాలయ సిబ్బంది అని తెలిపారు. సరైన సమయంలో కార్మికుల సిఎంపిఎఫ్ వివరాలను సిఎంపిఎఫ్ కార్యాలయానికి పంపకపోవడం వల్లే సిఎంపీఎఫ్ లెక్కలు అప్ డేట్ కాకపోవడం వల్ల, చిట్టీలు కార్మికులకు ఇవ్వలేకపోతున్నార న్నారు. యజమాన్యం ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపించి, వెంటనే సీఎంపిఎఫ్ చిట్టీలుకార్మికులకు అందజేయాలని కోరారు. కోలిండియా మాదిరిగా సింగరేణిలో కార్మికులకు యాజమాన్యం పెర్క్ పై ఐటి తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో గెలిచిన ఏఐటియుసి యూనియన్ కు గుర్తింపు సంఘం పత్రం ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే గుర్తింపు సంఘం ఇవ్వాలని కోరారు. ఇదేవిధంగా కాలయాపన చేస్తే ఉద్యమం ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. పెండింగ్లో ఉన్న కార్మిక సమస్యలు త్వరగా పరిష్కరించాలన్నారు.

## పని స్థలాల పరిశీలన

సమావేశం అనంతరం ఏఐటీయూసీ బృందం గనిలోని పని ప్రదేశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అండర్ గ్రౌండ్ లో దిగి, పని స్థలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికుల కనీస అవసరాలు, పనిముట్లు, కార్మికల సౌకర్యాలు, గాలి, నీరు, రక్షణ తదితర అంశాలను పరిశీలించి, కార్మికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గనిలోని 4 సీమ్ లో గాలి తక్కువగా ఉందని, అదేవిధంగా 29 లెవెల్ సౌత్, 7డిప్ నందు దిమ్మలు, కార్నర్ ప్రాప్స్ లేవని, 3డిప్ 26 లెవెల్ లో ట్రాక్ లైన్ సరిగ్గా లేదని, ఎస్డిఎల్ యంత్రాలు పాతవి కావడం వలన సరిగా పనిచేయడం లేదని గుర్తించారు. వీటన్నింటిపై సర్ఫేస్ కు వచ్చిన అనంతరం అనంతరం గని మేనేజర్ అల్లా ఉద్దీన్ తో చర్చించి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సోమిశెట్టి రాజేశం, బ్రాంచ్ జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్, నాయకులు గోవిందుల రమేష్, ప్రేమ్ లాల్, విక్రమ్ సింగ్, కుమారస్వామి, సట్ల కొండయ్య, గుమ్మడి సంపత్, మేకల సంతోష్, సాంబ, శ్రీకాంత్, భగవాన్ రెడ్డి, ఉదరి శ్రీకాంత్, హేమచంద్, ధరావత్ రాజ్ కుమార్, బానయ్య, ఆంథోనీ దినేష్, దేవసాని సాంబయ్య, బుక్య రాజేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకే ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాట

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



శనివారం మెదక్ లో మక్త భూపతిపూర్ గ్రామంలో బడిబాట, మిషన్ భగీరథ ఇంటింటా సర్వే కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్య ఒక సామాజిక అవసరమని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి నాగరికతలకు పోటీ ప్రపంచంలో మనుగడ సాధించడానికి విద్య యొక్క ప్రాముఖ్యత చాలా అవసరమని చెప్పారు. అంతకుముందు కలెక్టర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అక్షరాభ్యాసం చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిషన్ భగీరథ ఇంటింటి సర్వే ద్వారా సేకరణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. మక్త భూపతిపూర్ గ్రామంలో మిషన్ భగీరథ సర్వే పనులను కలెక్టర్ పర్యవేక్షించారు. సర్వేకు సంబంధించిన సమగ్ర వివరాలను లబ్ధిదారుల నుంచి సేకరించాలని సర్వే టీం లకు సూచించారు. జిల్లావ్యాప్తంగా గ్రామీణ ప్రాంతంలో 1,60,918 ఇండ్లకు గాను 99,206 ఇండ్లలో ఇప్పటికే 61.68% సర్వే పూర్తయిందన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నాగులవంచలో భట్టి విక్రమార్క జన్మదినోత్సవ వేడుక

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. నాగులవంచ గ్రామంలోని పల్లె దవాఖానందు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జన్మదినోత్సవం సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అమ్మ ఫౌండేషన్ ద్వారా తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదాన శిబిరం నిర్వహించి రక్తదానం చేపట్టారు. వంకాయలపాటి సీతయ్య ట్రస్టు ద్వారా రక్తదాన శిబిరం నికి హాజరైన దాతలుకు సత్యనారాయణ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతకాని మండల ఎంపీపీ ఏపూరి పూర్ణయ్య, మండల వైద్యాధికారి డాక్టర్ అలీఫ్, సూపర్వైజర్లు పండరీబాయి కృష్ణారావు ,వేణుమాధవ్,ఏఎన్ఎంలు నరసమ్మ, సుజాత, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొక్క శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వెర్పుల, కన్నెబోయిన సీతారామయ్య, నెల్లూరు కోటేశ్వరావు,కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు, సట్టు వెంకటేశ్వర్లు, వనం చెన్నప్ప,మాజీ సర్పంచులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా డిప్యూటీ సీఎం భట్టి జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్





రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలను శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మొదటిగా మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయంలో మల్లు భట్టి విక్రమార్క నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శాంతి నిలయంలోని దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. తదనంతరం ఖమ్మం బస్టాండ్ కూడలిలో కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తమ నాయకుడు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని భవిష్యత్తులో మరెన్నో పదవులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ పైడిపల్లి కిషోర్ కుమార్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు, జడ్పిటిసి మోదుగు సుధీర్ వైస్ ఎంపీపీ గుగులోతు రమేష్ కోఆప్షన్ షేక్ జమాలుద్దీన్ మండల కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామ కోటేశ్వరరావు, మైనేని నారాయణ, చేబ్రోలు వెంకటేశ్వర్లు, వట్టి కొండ రామకృష్ణ, జిల్లా మైనార్టీ జనరల్ సెక్రెటరీ , షేక్ జానీ పాషా, షబీర్ పాషా , బిపి నాయక్, బంధం సైదులు, ఎస్ కే జానీ, బొమ్మ కంటి సైదులు, పాసంగలపాటి కోటేశ్వరరావు, సైదా నాయక్, ,చిలక వెంకటేశ్వర్లు, కొత్తపల్లి రవి, ఏసుపోగు హేమోన్, శ్రీపాటి నాగరాజు, తాళ్లూరి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే ధ్యేయంగా అడుగులు

### నూతన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి



తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోని నూతనకల్ మండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలకు నూతనంగా బడిబాట కార్యక్రమానికి విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని తుంగతుర్తి మండలానికి చెందిన మాజీ ఎంపీటీసీ కేతిరెడ్డి లతా విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు మొట్టమొదటిసారిగా నూతనకల్ మండలానికి విచ్చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. గత నాలుగు నెలల కాలంలో కాంగ్రెస్ ప్రజా పరిపాలనలో మన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఎంపీ ఛానల్ కిరణ్ కుమార్ రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గానికి అధిక నిధులను మంజూరు చేయాలని పలు అభివృద్ధి కార్యక్రమాలను తొందరగా ప్రజలకు చెందే విధంగా చూడాలి, ఇందిరమ్మ ఇల్లు రెండు లక్షల రైతు రుణమాఫీ గత ఎన్నికల్లో ఆరు పథకాలను అమలు చేసి తీరుతామన్నారు. ప్రజలకు ఎల్లవేళల సేవలు చేస్తూ అందుబాటులో ఉంటామన్నారు. తుంగతుర్తి మండలానికి డిగ్రీ కళాశాల తొందరలో మంజూరు చేయాలని వారికి వినతిపత్రం సమర్పించారు. పెండింగ్ లో ఉన్న పలు పథకాలను అమలు చేయాలని వారిని కోరినారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ శాఖ అధ్యక్షులు ఎన్ ఎస్ సి ఐ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవాణి హైస్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

### అరకొరగా ఆట స్థలాలు,పత్త లేని ఫైర్ సేఫ్టిలు,అర్హత లేని ఉపాధ్యాయులతో విద్యాబోధన..

### జీ.వో నెం 91 కూ విరుద్ధంగా పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్,యూనిఫామ్స్ అధికరేట్లకు అమ్మకాలు..

### నాస్రుల్లబాద్ ఎం ఈ ఓ ఆఫీస్ సిబ్బందికి వినతిపత్రం అందజేత...

### ఏఐఎస్ బి- టి ఎస్ పి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్, మావురం శ్రీకాంత్ డిమాండ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నాస్రుల్లబాద్ మండలం నేమ్లీ గ్రామంలో ఉన్న శ్రీవాణి హైస్కూల్ ప్రైవేట్ యాజమాన్యం ఇష్టాను సారంగా వ్యవహారిస్తు అధికా పిజులు వాసులు చేస్తున్నారని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్, తెలంగాణ స్టూడెంట్స్ పరిషత్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మావురం శ్రీకాంత్ అన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ వాణి హైస్కూల్లో అర్హులైన అధ్యాపకులతో విద్యా బోధన చేపడుతలేరని,కేవలం ఇంటర్,డిగ్రీ పాస్ పేయిల్ అయినా వారితోనే విద్యాబోధన కొనసాగిస్తునరాని వారు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు జీ.వో నెం 91 జరిచేసిన జీవో 91 నెంకు విరుద్ధంగా ఈ స్కూళల్లోనే అధికరేట్లకు పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్,యూనిఫామ్స్,టై,బెల్ట్,షూస్,ఐడి కార్డు లూ విక్రయిస్తున్నారని వారు అన్నారు.ఈ పాఠశాలలో పిల్లలు రేకుల షెడ్డులల్లో పాటలు, ఫైర్ సేఫ్టిలు ఏమాత్రం లేవని వారు అన్నారు. వెంటనే ఈ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యంపై వెంటనే మండల విద్యాధికారి,జిల్లా విద్యాశాఖ అధికారూలు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులనూ కోరారు.లేని ఎడల తమ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ నూ జిల్లా డి ఈ ఓ ఆఫీస్ లను ముట్టడిస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం శిబిరం

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



చింతకాని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలోతెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం శిబిరం ని ప్రారంభిస్తున్న మండల కాంగ్రెస్ నాయకులు. వంకాయలపాటి సీతయ్య ట్రస్టు ద్వారా రక్తదాన శిబిరం నికి హాజరైన దాతలుకు సత్యనారాయణ పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతకాని మండల ఎంపీపీ ఏపూరి పూర్ణయ్య, మండల వైద్యాధికారి డాక్టర్ అలీఫ్, సూపర్వైజర్లు పండరీబాయి కృష్ణారావు ,వేణుమాధవ్, ఏఎన్ఎంలు నరసమ్మ, సుజాత, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొక్క శేఖర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్, జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నెబోయిన గోపి, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బందెల నాగార్జున, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటి కిషోర్, అధ్యక్షులు కొప్పుల గోవిందరావు, పాతర్లపాడు ఎంపీటీసీ బొర్రా ప్రసాద్, మహిళా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూరి ప్రగతి, మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ వెర్పుల, కన్నెబోయిన సీతారామయ్య, నెల్లూరు కోటేశ్వరావు, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వర్లు, సట్టు వెంకటేశ్వర్లు, వనం చెన్నప్ప,మాజీ సర్పంచులు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
ఆదివారం,
16-06-2023


## ఆభరణాల కోసమే వృద్ధురాలి హత్య..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడలో జరిగిన వృద్ధురాలి హత్య కేసును పోలీసులు చేదించారు. వృదు రాలి బంగారు ఆభరణాలపై కన్నేసిన ఓ యువకుడు ఆమెను హతమార్చి నట్లు పోలీసులు తెలిపారు. బాన్సువాడలో శనివారం ఏర్పా టు చేసిన విలేకరుల సమావేశ ంలో హత్యకు సంబంధించిన వివరాలను సీఐ కృష్ణ వెల్లడించా రు. తాడుకోల్ డబుల్ బెడ్ రూమ్ కాలనీలో ఒంటరిగా నివాసం ఉంటున్న ఉప్పరి సాయవ్వ (70)ను అక్కడే ఉండే యువకుడు తొడిమెల సాయిబాబా ఈనెల 12న ఉదయం గొంతు కోసి హత్య చేశాడు. ఆమె మెడలో ఉన్న బంగారం గుండ్లు, చెవి కమ్మలు, వెండి కడియలను, ఎత్తుకెళ్లాడు. నిందితుడు ఆన్లైన్ బెట్టింగ్ గేమ్ లోకి అలవాటు పడి 16 లక్షలు అప్పు చేశాడు. ఇదే క్రమంలో సాయవ్వ వద్ద కూడా 20,000 అప్పుగా తీసుకున్నాడు. ఒంటరిగా ఉన్న సాయవ్వను ఎలాగైనా హత్య చేసి ఆభరణాలు ఎత్తుకెళ్లాలని పథకం వేసి ఈనెల 11న రాత్రి సమయంలో సాయవ్వకు ఫోన్ చేసి, ఇంట్లో వాళ్ళు తలుపులు తీయడం లేదని, మీ ఇంట్లో పడుకుంటాను అని నమ్మించాడు. ఉదయం నాలుగు గంటలకు లేచి నిద్రలో ఉన్న సాయవ్వను తనతో తెచ్చుకున్న కత్తితో గొంతు కోసి హత్య చేశాడు. అనంతరం బంగారం, వెండి, ఆభరణాలను ఎత్తుకెళ్లాడు. కమ్మలను ప్రైవేటు ఫైనాన్స్లో కుదువ పెట్టి 45000 అప్పు తీసుకొని, కొంత అప్పు తీర్చి ,మిగతా డబ్బు తో ఆన్లైన్ గేమ్ ఆడాడు. సాయవ ఫోన్ డేటా ఆధారంగా సాయిబాబా పై నిఘా ఉంచిన పోలీసులు శుక్రవారం బంగారు గుడ్లను కుదువ పెట్టడానికి వెళ్తున్న సమయంలో తాడుకోల్ చౌరస్తాలో పట్టుకున్నారు. కోర్టులో హాజరు పరిచి రిమాండ్కు తరలించినట్లు సిఐ కృష్ణ తెలిపారు. కేసును చేదించిన హెడ్ కానిస్టేబుల్ సతీష్, కానిస్టేబుల్ అశోక్, మోతిలాల్, మూసా, హేమాద్రిని, అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## గుడిసె వాసులపై రెవెన్యూ అధికారుల వేధింపులు బెదిరింపులు ఆపేల చర్యలు తీసుకోండి

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి సిపిఐ నాయకుల విజ్ఞప్తి

### సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



బ్రతుకుతెరువు కోసం పల్లెటూళ్ళ నుండి పట్టణానికి వలస వచ్చి ఇంటి అద్దె చెల్లించలేక సొంతింటి కల నెరవేర్చుకోవ డానికి భూదాన్ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలపై స్థానిక రెవెన్యూ అధికారులు బెదిరిస్తూ వేధింపులకు పాల్పడుతూ వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, రెవెన్యూ అధికారుల వేధింపులు అరికట్టేలా వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలుసుకొని విజ్ఞప్తి చేశారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం కుంట్లూరు రెవిన్యూ పరిధి లోని రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ త్రీ లో నిరుపేదలైన దినసరి కూలీలు లారీ ఆటో డ్రైవర్లు బ్రతుకుతెరువు కోసం హైదరాబాదుకు వచ్చి తమ పిల్లల్ని మంచి చదువులు చదివించలేని స్తోమత ఒకపక్క చాలీచాలని ఆదాయంతో ఇంటి అద్దె చెల్లించలేక మరోపక్క బ్రతుకును భారంగా వెల్లదీస్తూ కనీసం సొంతింటి కల నెరవేర్చుకుంటే మిగిలే ఆ ఇంటి అద్దెతో తమ పిల్లలను చదివించుకొని కుటుంబ పోషణ చేసుకోవచ్చని భావనతో భూదాన్ భూమిలో గత రెండు సంవత్సరాల క్రితం గుడిసెలు వేసుకొని తమ భార్యా పిల్లలతో ఎండకు వానకు చలికి తట్టుకుంటూ మరుగు దొడ్లు లేకపోయినా మంచినీటి సౌకర్యం లేకపోయినా అన్ని ఇబ్బందులను ఎదుర్కొంటూ సొంతింటి కల నెరవేర్చుకోవడమే లక్ష్యంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూ పోరాటాన్ని సాగిస్తు న్నారని, ఇలాంటి తరుణంలో స్థానిక రెవెన్యూ అధికారులు భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలైన గుడిసె వాసులపై తమ ప్రతాపాన్ని చూపించే విధంగా గుడిసె లు ఖాళీ చేసి వెళ్లిపోవాలని లేని పక్షములో పరిణామాలు తీవ్రంగా ఉ ంటాయంటూ గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు వేధింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నా రని,ఈ విషయంలో జోక్యం చేసుకొని గుడిసెలు వేసుకున్న నిరుపేదల కు న్యాయం చేయాలంటూ సిపిఐ నాయకులు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంపై స్పందించిన మల్ రెడ్డి రంగారెడ్డి నిరుపేదలై గుడిసెలు వేసుకున్న వారికి తన వంతు సహకారం అందిస్తానని సిపిఐ నాయకులకు భరోసా కల్పించినట్లు సిపిఐ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు పబ్బతి లక్ష్మణ్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా నూతన కలెక్టర్గా కుమార్ దీపక్ బాధ్యతలు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:



జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో జిల్లా నూతన కలెక్టర్ గా కుమార్ దీపక్ బాధ్యతలు స్వీకరించనున్నారు. మీ మేరకు రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి శనివారం ఆదేశాలు జారీ చేసింది. జిల్లా కలెక్టర్ విధులు నిర్వహించిన బదావత్ సంతోష్(2016 బ్యాచ్) నాగూర్ కర్నూల్ జిల్లాకు బదిలీ కాగా, ఆయన స్థానంలో నాగూర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) గా విధులు నిర్వహించిన కుమార్ దీపక్(2018) ను జిల్లా కలెక్టర్ గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం.. అక్కడికక్కడే ఇద్దరు మృత్యువాత..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కామారెడ్డి జిల్లా మీదుగా వెళుతున్న నేషనల్ హైవే 161 ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. బాన్సువాడ డివిజన్ పరిధిలోని పెద్ద కొడప్ గల్ మండలం బేగంపూర్ గేటు వద్ద రోడ్డు దాటే క్రమంలో ద్విచక్ర వాహనాన్ని హైదరాబాద్ నుండి బెంగళూరు వెళ్తున్న ఫార్చ్యూనర్ వాహనం అతివేగంగా ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న మానేపూర్ గ్రామానికి చెందిన రియాజుద్దీన్, శాంతాపూర్ గ్రామానికి చెందిన శివరాం అక్కడికక్కడే మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు సంఘటన స్థలానికి చేరుకొని బాధ్యులతో మాట్లాడి న తర్వాతనే శవ లను తరలిస్తామని పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో స్పందించిన అధికారులు వారితో చర్చించి మృతులను పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా ఆసుపత్రికి తరలించామని స్థానిక ఎస్సై కోనారెడ్డి తెలిపారు. సంఘటన స్థలానికి పిట్లం ఎస్సై నరేష్, బిచ్కుంద ఎస్సై, మద్నూర్ పోలీసులు సైతం వచ్చి ప్రమాదం జరిగిన తీరును పరిశీలించి గ్రామస్తులకు సరిదిచెప్పారు. అనంతరం కేసు నమోదు చేసుకుని విచారణ చేపడతామని ఎస్సై కోనారెడ్డి తెలిపారు.

## పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం బాన్సువాడ మున్సిపాలిటీ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పండుగలు శాంతియుత వాతావరణం జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. హైకోర్టు తీర్పు మేరకు బక్రీద్ సందర్భంగా గో వద చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అక్రమంగా ఎవరైనా గోవులను తరలిస్తే తమకు సమాచారాన్ని అందించాలని సిఐ సూచించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, గ్రామ పెద్దలు, శాంతి కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

## సజావుగా జిల్లా జడ్పీ సర్వ సభ్య సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:




జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నుంచి సర్వసభ్య సమావేశం సజావుగా సాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ రాహుల్ రాజ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్, జిల్లాలోని జడ్పిటిసి లు, మండల ఎంపీపీ లు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత

### మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



యువత తలుచుకుంటే ఎన్నో విజయాలను సునాయాసంగా అందుకుని, ఉన్నత శిఖరాలను, అధిరోహించి వచ్చునని, అంతటి శక్తి యువతకి ఉందని, దేశ భవిష్యత్తుకు కేంద్ర బిందువు యువత అని మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ కే శశిధర్ రెడ్డి తెలిపారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఊరు మందమర్రి గ్రామ పరిధిలోని యువకులకు శనివారం రామగుండం సిపి ఎం శ్రీనివాస్, ఐపిఎస్, ఐజి ఆదేశాల మేరకు, పోలీసులు మీకోసం కార్యక్రమంలో భాగంగా వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ కే శశిధర్ రెడ్డి మాట్లాడుతూ, యువకులు క్రీడలు ఆడడంతో శరీరానికి వ్యాయామం అవుతుందని ,విద్యార్థులు, యువకులు చెడు అలవాట్లకు బానిస కాకుండా ప్రతి ఉదయం వ్యాయామం చేసి, ఆరోగ్యం కాపాడు కోవాలన్నారు. యువకులు, గంజాయి, జూదం వంటి చెడు అలవాట్లకు, ఇతర చెడు మార్గాల వైపు వెళ్లకుండా, చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఉద్యోగాలు సంపాదించి, తల్లిదండ్రుల పేరు నిలబెట్టి, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు. అసాంఘిక శక్తుల గురించి ఎటువంటి సమాచారమైనా పోలీసులకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, పోలీస్ సిబ్బంది గోపాల్, విశ్వనాథ్, శ్రావణ్, గ్రామ యువత, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకింగ్ వ్యవహారాలపై ప్రజలకు అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ నియోజకవర్గం నసూర్లాబాద్ మండలం నమిలి గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత కేంద్రం బాన్సువాడ, సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ స్వచ్ఛంద సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో బ్యాంకింగ్ వ్యవహారాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. సైబర్ నేరగాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. బ్యాంకింగ్ కు సంబంధించిన ముఖ్యమైన లావాదేవీల వ్యవహారాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలయ్య, పరువయ్య, తోపాటు గ్రామస్తులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేత...

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం నసుల్లాబాద్ మండలం దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు, ప్రభుత్వం నుండి సరఫరా అయిన యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యాయులు, సొసైటీ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్, ఎంపీటీసీ కుమార్ నారాయణ, నాగరాజుగౌడ్, నాయకులు నారా గౌడ్, ఖాదర్, సుభాష్, శంకర్, విద్యార్థిని, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## కఠిన చట్టాలతోనే మహిళలకు, చిన్నారులకు న్యాయం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



మహిళలపై, చిన్నారులపై జరుగు తున్న అఘాయిత్యాలు జరగకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని, అప్పుడే వారికి న్యాయం జరుగుతుందని పట్టణానికి చెందిన భగత్ సింగ్ యువత నాయకులు రాయబారపు కిరణ్, అందె శ్రీకాంత్ లు తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, కొత్తగూడెం జిల్లా మణుగూరులో ఆరేళ్ల చిన్నారిపై జరిగిన అత్యాచారానికి నిరసనగా శనివారం భగత్ సింగ్ యువత ఆధ్వర్యంలో క్యాండిల్ లతో ర్యాలీ నిర్వహించి, చిన్నారి సహస్రకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాయబారపు కిరణ్, అందె శ్రీకాంత్ లు మాట్లాడుతూ, నిన్న జరిగిన సంఘటనలో నిందితులను వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నేటి కాలంలో ప్రతి మహిళ ఎంతో మనోధైర్యంతో దృఢంగా ఉండాలని, ఇటువంటి సంఘటనలను ధైర్యంగా ఎదుర్కొనేలా, మనోధైర్యంతో దృఢంగా ఉ ండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువత సభ్యులు బియ్యపు రవి కిరణ్, అభిలాష్, చోటు, బన్నీ, అవినాష్, సాత్విక్, అఖిల్, స్వామి, శివసాగర్, ప్రమోద్, అంజి, చింటూ, టింకు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## అల్లాపూర్లో ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### ప్రత్యేక పూజలు చేసిన ఇంచార్జి బండి రమేష్, జీవిఆర్..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు వేద పండితులు బండి రమేష్ తో ప్రత్యేక పూజలు నిర్వహింపచేశారు ఆయనకు ఆశీర్వచనం పలికారు బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయంలో నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు ఆలయాన్ని విద్యుత్ దీపాలతో పూలమాలలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు . ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో విలసిల్లాలని స్వామివారిని రమేష్ కోరుకున్నారు కార్యక్రమంలో నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, విట్టల్ రెడ్డి, పుష్పారెడ్డి, నరసింహ యాదవ్, సుంకన్న, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు..

## తాగునీటి సౌకర్యం సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

మండలంలో నిర్వహిస్తున్న తాగునీటి సౌకర్యం సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. బుధవారం ఆయన మండలంలోని బొక్కలగుట్ట, పులి మడుగు, అందుగులపేట, గ్రామపంచాయతీ లను సందర్శించి, సర్వేను తనిఖీ చేశారు. అనంతరం బొక్కల గుట్ట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనులను పరిశీలించి, పనులు త్వరగా పూర్తి చేయాలి ఆదేశించారు. అదేవిధంగా పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం గురించి విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి, మొక్కల పెంపకం పై నర్సరీ సిబ్బందికి సలహాలు, సూచనలు అందజేశారు. అనంతరం అందుగులపేట గ్రామంలో నిర్వహిస్తున్న పైప్ లైన్ లీకేజీ మరమ్మతు పనులను తనిఖీ చేశారు. అనంతరం పులిమడుగు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్లాపూర్ మెట్‌లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



పెళ్లీడుకు వచ్చిన నిరుపేద కుటుంబానికి కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్మెట్ మండల కేంద్రంలోని శివ గార్డెన్లో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కౌన్సిలర్ జోర్కా శ్రీరాములతో కలసి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఆయన చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు.

## కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం..

**ఇద్దరు వ్యక్తులు మృతి, ఒకరికి తీవ్ర గాయాలు...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్ ప్రమాదం జరిగింది. ఇద్దరు వ్యక్తులు మృతి చెందగా, ఒక వ్యక్తి తీవ్రంగా గాయాలు అయ్యాయి. ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం, శనివారం సుమారు రెండు గంటలకు కూకట్ పల్లి వై జెంక్షన్ నుండి కేపిహెచ్ బి వైపు వెళ్లే రోడ్ లో రత్న దీప్ షాప్ ఎదురుగా రోడ్ ప్రమాదం జరిగింది. ఈ సమాచారం మేరకు కూకట్‌పల్లి నైట్ డ్యూటీ ఆఫీసర్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, వై జంక్షన్ నుండి కేపీహెచ్ బి వరకు స్కూటీ నడుపుతున్న ముగ్గురు వ్యక్తులు పనిలేకుండా ఉండగా, రోడ్డుపై నిర్లక్ష్యంగా, ట్రిపుల్ రైడింగ్ డ్రైవింగ్ చేస్తూ డీసీఎంను ఢీకొట్టినట్లు విచారణలో తెలిసింది. నిర్లక్ష్యం గా ట్రిపుల్ డ్రైవింగ్ స్కూటీ నడుపుతూ, డిసిఎమ్ ను ఢీ కొట్టారు. ఈ యాక్సిడెంట్ లో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మరణించగా, ఒకరు తీవ్రంగా గాయలైన ఒకరిని అమోర్ ఆసుపత్రి కి తరలించారు. మృత దేహాలను వారి బంధువులకు అప్పగించారు. పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు...

# శుభోదయ కాలనీలో మహిళ అనుమానాస్పద మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పున్న, స్వప్న(19) ఇరువురు భార్య భర్తలు,నేరేడుచర్ల మండలం జాన్ పాడ్ గ్రామానికి చెందిన వీరికి గత రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. బ్రతుకుతెరువు కోసం హైదరాబాదుకు వచ్చి హయత్ నగర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో టీచర్ గా విధులు నిర్వర్తిస్తున్నాడు పున్న, అతని భార్య స్వప్న హయత్ నగర్ లోని మదర్ డైరీ సమీపంలో ఓ కళాశాలలో ఉద్యోగిగా ఇటీవల చేరింది. వీరు హయత్ నగర్ డివిజన్ పరిధిలోని శుభోదయ కాలనీ రోడ్ నెంబర్ 2 లో ఒక ఇంటిలో గత 15 నెలలుగా అద్దెకు ఉంటున్నారు. కాగా శనివారం సాయంత్రం సమయంలో స్వప్న తాను నివసిస్తున్న ఇంటిలో సీలింగ్ ఇనుప కొక్కానికి ఉరి వేసుకొని మృతి చెందిన స్థితిలో కనిపించిందని 100 నెంబర్ కు కాల్ రావడం జరిగిందని హయత్ నగర్ పోలీసులు తెలిపారు. మరో ప్రక్క మృతురాలు బంధువులు మాట్లాడుతూ స్వప్నది ఆత్మహత్య కాదని హత్యేనని హంతకుడు ఆమె భర్త పున్న అని ఆమె ఆత్మహత్య చేసుకునేటంత పిరికిది కాదని మృతురాలు స్వప్న బంధువులు ఆరోపిస్తున్నారు. చాలా రోజుల



నుండి స్వప్నను ఆమె భర్త ఎవరితో మాట్లాడిన అనుమానిస్తూ వేధింపులకు పాల్పడుతు సైకోగా మారాడని,ఇటీవల అతని వేధింపులు తాళలేక తన తల్లి గారి ఇంటికి వెళ్లిన స్వప్న ను ఈ నెల 4 న కుటుంబ సభ్యులు భార్యాభర్తలతో మాట్లాడి సర్ది చెప్పి శుభోదయ కాలనీలో దింపి వెళ్లారని మృతురాలు బంధువులు ఆరోపిస్తున్నారు. ఉద్యోగం నిమిత్తం స్కూల్ కు వెళ్లిన పున్నా మదర్ డైరీ సమీపంలో ఓ కాలేజీలో ఉద్యోగం చేస్తున్న తన భార్య స్వప్న దగ్గరకు వెళ్లి ఇంటికి తీసుకువచ్చాడని, అనంతరం ఆమెను ఉరివేసి చంపి మృతురాలు తల్లికి ఫోన్ లో సమాచారం అందించి అక్కడి నుండి పరారయ్యాడని బంధువులు ఆరోపిస్తున్నారు. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ సిఐ రామకృష్ణ ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించడం జరిగింది. సీఐ రామకృష్ణ వెంట హయత్ నగర్ ఎస్ఐలు సురేష్,చందర్ సింగ్ లు ఉన్నారు. మృతురాలు స్వప్నది హత్య ఆత్మహత్య అనేది పోలీసుల దర్యాప్తులో తేలనుంది.

## కూకట్పల్లి దయార్ గూడ ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలి

**బండి రమేష్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ వినతి పత్రం అందజేత....**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి దయార్ గూడ ప్రభుత్వ పాఠశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ కి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్ శనివారం బాలనగర్ లోని పార్టీ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. పాఠశాల ఆవరణలో మరుగుదొడ్లు కరెంటు త్రాగు నీరు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు దీనిపై స్పందించిన రమేష్ గారు విద్యాశాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి స్కూల్లో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలను వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మేరకు మౌలిక సదుపాయాలు కల్పన కోసం త్వరలోనే కలెక్టర్ తో సమావేశం అవుతానని అవసరమైన నిధులను ఏర్పాటు చేయనున్నట్టు ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు,లక్ష్మణ్ మేకల రమేష్ పాల్గొన్నారు

## బాధల్లో ఉన్న వారికి అండగా బిపి నాయక్ భరోసా



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఇటీవల దురదృష్టవశాస్తూ మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేత బీపీ నాయక్. స్థానిక ఎస్సీ కాలనీ ఎస్టీ కాలనీ మరియు బీసీ కాలనీలో ఇటీవల మరణించిన పలు కుటుంబాలను నాయక్ భరోసా బృందంతో కలిసి బీపీ నాయక్ ఆయా కుటుంబాలను పరామర్శించారు. వారి బాధలను విన్నారు. నాయక్ భరోసా ఆధ్వర్యంలో వారికి నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటారు. మనోధర్యంతో ముందుకు వెళ్లాలని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో బాధ్యతాయుతంగా ప్రస్తుత యువత నడుచుకుంటుందని నాయక్ భరోసా బృందం అంకితభావంతో సేవ మార్గం ఎంచుకున్నారని ఇది అభినందించాల్సిన విషయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయక్ భరోసా బృందం సభ్యులు సూర్య, గోపి, భరత్, సైదులు, నాగేంద్రబాబు, దుర్గా ప్రసాద్, రమేష్ నాయక్, బాలాజీ, గోపి, తరుణ్, ఉపేంద్ర, హుస్సేన్ తదితర సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా రాందేవ్ రావు హాస్పిటల్ లో వరల్డ్ బ్లడ్ డొనేషన్ డే వేడుకలు

**రక్తదానం చేయండి... ప్రాణ దాతలు కండి...**

**ప్రతి ఒక్కరూ రక్తదానం చేయండి మరొకరికి ప్రాణ దానం చేయండి...**

**హాస్పిటల్ సిఈఓ డాక్టర్ యోబు**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

రాందేవ్ రావు హాస్పిటల్ వీకేఆర్ బ్లడ్ సెంటర్ ఆధ్వర్యంలో వరల్డ్ బ్లడ్ డొనేషన్ డే ని ఘనంగా నిర్వహించారు. కార్ల్ ల్యాండ్ స్టేనర్ పుట్టినరోజు సందర్భంగా రాందేవ్ రావు ఆసుపత్రి, వికెఆర్ బ్లడ్ సెంటర్ వారు సంయుక్తంగా ఆసుపత్రి లో పేషంట్ ల తో పాటు అటెండర్ లకు కూకట్ పల్లి రక్త దానం యొక్క అవశ్యకతను అవగాహనా సదస్సు ఏర్పాటు చేసి వివరించారు. అదే విధంగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. అత్యధికంగా 300 సార్లు రక్తదానం చేసిన సంపత్ తో పాటు స్వచ్ఛందంగా రక్తదానం చేసిన 10 మందిని ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఏం డి డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయాలనీ కోరారు. వికెఆర్ బ్లడ్ సెంటర్ డైరెక్టర్ సుమన మాట్లాడుతూ, రక్తదానం చేస్తే చాలామంది రోగుల ప్రాణాలను రక్షించిన వారు అవుతారు. రక్తదానం ప్రమాదకరం కాదని, ఇది మానవుని శరీరంలో రక్త పునరుద్దరణ కు సహాయపడే ఆరోగ్యాకరమైన అలవాటు అవుతుందని అన్నారు. రక్త దాతల దినోత్సవం సందర్భంగాబాలానగర్ లోని ఈఎల్ఐసిఓ కంపెనీ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. అందులో 50 మంది రక్త దానం చేసారని, రాందేవ్ రావు ఆసుపత్రి సిఇఓ డాక్టర్ ఎన్ యోబు తెలిపారు...

## సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



నిజామాబాద్ పోలిస్ కమిషనర్ కల్మేశ్వర్ గారి ఆదేశాల మేరకు పోలీస్ కళా బృందం వారి ఆధ్వర్యంలో శనివారం ఎడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ దుబ్బతండా గ్రామంలో ప్రజలకు నాటిక,పాటలతో, అవగాహన కల్పించారు. ఎడపల్లి మండలం దుబ్బాతండా గ్రామంలో గ్రామప్రజలకు ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి వారి సిబ్బందితో కలిసి ప్రజలకు సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భముగా ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ....మోసపూరిత మెసేజ్ లపై అవగాహన కల్పించారు. సైబర్ నెరగాళ్లు బ్యాంకునుండి ఇతరలోన్ అంటూ మోసం చేస్తున్నారని ఒటీవీ చెప్పమని మెసేజ్ పెట్టి ఓటీపీ ద్వారా బ్యాంకులోని నగతు మొత్తాన్ని దోచుకుంటున్నారని దీనిపై జాగ్రత వహించాలన్నారు. మైనర్ పిల్లలకు తల్లితండ్రులు ఇతరులు ఎవరైనా బైకులు ఇస్తే వారిపై కఠినచర్యలు చేపడతామని అన్నారు. వాహనాలు నడిపే ప్రతి ఒకరు డ్రైవింగ్ లైసెన్,బండి పత్రాలు కలిగి యుండి, హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని ప్రజాలను కోరారు. ప్రతి గ్రామంలో సీసీ కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలి సీసీ కెమెరాల వల్ల గ్రామం సురక్షితంగా ఉంటుంది, ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం అని అన్నారు. యువత మత్తుపదర్థాలకు అలవాటు పడకూడదన్నారు. అలాగే గంజాయి సాగుచేసిన వారిపై కఠినచర్యలు యుంటాయన్నారు. ఈ కార్యక్రమములో వీరితోపాటు పోలీస్ సిబ్బంది,కళాబృందం సభ్యులు, తాండా పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపీ చామలకు ఘన స్వాగతం

టైమ్స్ ఆఫ్ వార్త -జాజిరెడ్డిగూడెం

తుంగతుర్తి నియోజకవర్గం నూతనకల్ మండల కేంద్రంలో మనబడి కార్యక్రమానికి వెళ్తుండగా మార్గమధ్యంలో జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని అర్వపల్లి చౌరస్తాలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలకడం జరిగింది. ఎంపీ చామల కిరణ్ కుమార్ తనకు శాలువలు బొకేలు కాకుండా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా నోట్ బుక్స్ పెన్నులు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా జాజిరెడ్డిగూడెం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీగ నసిర్ గౌడ్ నోట్ బుక్స్ పెన్నులు అందచేసి వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు వేల్పుల రమేష్ ముదిరాజ్,బింగి కృష్ణమూర్తి,మేకల రాంబాబు, పులిచెర్ల యోగి,వల్లాల ఖాజా, మామిడి అనిల్, నిమ్మల కుమార్, మనోహర్,కోటి ప్రసాద్,సంపత్ పాల్గొన్నారు.



## నేడు మండలంలో పర్యటించనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

మండల పరిధిలోని మోటమర్రి, పెద్ద బీరువల్లి, తూటికుంట్ల, గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు తెలిపారు.



TIMES OF VARTHA (16-06-24)fF_times of varha main (13-2).qxd 6/16/2024 6:27 AM Page 6



# మీ కమిషనే చట్ట విరుద్ధం..

(మొదటి పేజీ తరువాయి)..

**విరుచుకుపడ్డారు. ఆ లేఖలోని వివరాలు..**

ఉభయ రాష్ట్రాల మధ్య ఒప్పందాలను రాష్ట్ర ఈఆర్సీలు పరిశీలించకూడదని, ఆ అధికారం కేంద్ర ఈఆర్సీకి మాత్రమే ఉందని విలేకరుల సమావేశంలో మీరు వ్యాఖ్యానించారు. తద్వారా ఏదో తప్పు జరిగిందనే భావన కలిగేలా మాట్లాడారు. కానీ, ఎలక్ట్రిసిటీ చట్టం 2003లోని సెక్షన్ 64(5) ప్రకారం ఈ అధికారం ఎస్ఈఆర్సీలకే ఉందని స్పష్టమవుతోంది. దానిని అనుసరించే ఉభయ రాష్ట్రాల ఈఆర్సీలూ వ్యవహరించి తమ తీర్పులను వెలువరించాయి. న్యాయ ప్రాధికార సంస్థలైన ఉభయ రాష్ట్రాల ఈఆర్సీలు అన్ని రకాల పరిశీలనలు జరిపి ఇచ్చిన ఆమోదాలపై తిరిగి విచారణ జరపాలన్న ఆలోచనే దురదృష్టకరం. న్యాయ నిపుణులైన మీరు చట్టాల్లో పొందుపరిచిన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండానే న్యాయ ప్రాధికార సంస్థలపై వ్యాఖ్యలు చేయడం విచారకరం. దీనినిబట్టి మీరు విచారణార్హతను కోల్పోయినట్లు స్పష్టమవుతోంది. కనక మీరు ఆ బాధ్యతల నుంచి విరమించుకోండి. అసాధారణ పరిస్థితుల్లో కొన్ని అసాధారణ నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. కరెంటు విషయంలో ఆనాడు తెలంగాణ అలాంటి అసాధారణ సంక్షోభంలోనే ఉంది. తెలంగాణ బిడ్డ అయిన మీరు అప్పట్లో రాష్ట్ర ప్రజలు పడుతున్న అవస్థలను పరిగణనలోకి తీసుకుని అప్పటి ప్రభుత్వం చేపట్టిన చర్యలను అభినందించాల్సింది పోయి.. విమర్శలు చేయడం దురదృష్టకరం. తెలంగాణలో 2014 నాటికే కొత్త విద్యుత్తు కేంద్రాల నిర్మాణం ప్రారంభించాం. అప్పటికి సబ్ క్రిటికల్ టెక్నాలజీపై ఎలాంటి నిషేధం కానీ నియంత్రణ కానీ లేదు. సబ్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్లు నిర్మించుకోవచ్చని 2017 వరకూ అమల్లో ఉండే 12వ పంచవర్ష ప్రణాళికలోనూ స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లోని చట్టబద్ధ సంస్థల నుంచి అనుమతులు, ఆమోదాలు తీసుకునే దానిని నిర్మించాం. కానీ, విలేకరుల సమావేశంలో మీరు భద్రాద్రి సబ్ క్రిటికల్ ప్లాంటుపై విపరీత వ్యాఖ్యలు చేశారు. వాస్తవాలను విస్మరించి తెలంగాణ ప్రభుత్వం చేయరాని తప్పు చేసినట్లు మాట్లాడారు. దురుద్దేశాలు ఆపాదించారు. కనీస పరిజ్ఞానం ఉన్న ఎవరూ కూడా మీ వ్యాఖ్యలను అంగీకరించరు. రెండేళ్లలోనే ప్లాంటును పూర్తి చేసి ఇస్తామని బీహెచ్ఈఎల్ లిఖితపూర్వక హామీ ఇచ్చింది. అధిక ధరల భారం రాష్ట్రంపై పడకుండా ఉండాలని నామినేషన్ పద్ధతిపై బీహెచ్ఈఎల్‌కు పనులు అప్పగించాం. భారీ విద్యుత్కేంద్రాల నిర్మాణానికి మన దేశంలో ఉన్నది బీహెచ్ఈఎల్ ఒక్కటే. నిర్మాణాన్ని ప్రభుత్వ రంగ సంస్థకు అప్పగిస్తే నామినేషన్ పద్ధతిలోనూ ఇవ్వవచ్చు. ఇది చట్టబద్ధమే. కేంద్ర, రాష్ట్ర సంస్థలు, ఎన్టీపీసీ, చివరికి ప్రైవేటు కంపెనీలు కూడా నామినేషన్ పద్ధతిపైనే పనులు అప్పగించాయి. నవరత్న కంపెనీల్లో ఒకటైన బీహెచ్ఈఎల్ పనికిమాలిన సంస్థ అన్నట్లు.. ప్రభుత్వ రంగ సంస్థలను బలోపేతం చేయడమే తప్పన్నట్లు మీ మాటలున్నాయి. తెలంగాణ నిర్ణయాన్ని ఎలాగైనా తప్పుబట్టాలనే మీ ప్రీ డిటర్మైన్డ్ మైండ్ సెట్ (ముందే ఒక అభిప్రాయానికి వచ్చి మాట్లాడడం)ని ఇది పట్టి చూపిస్తోంది. కరోనా, ఎన్జీటీ స్టే వంటి ఎన్నో అవరోధాలను ఎదుర్కొని యాదాద్రి ప్లాంట్‌ను దాదాపు పూర్తి చేశాం. అయినా, వాస్తవాలకు విరుద్ధంగా పనులు అస్సలు కాలేదన్నట్లు మీరు వ్యాఖ్యానించడం అసమంజసం. దురుద్దేశం ఆపాదించేలా నిందలు వేశారు. జ్యుడిషియల్ కమిషన్ నియమ నిబంధనల్లో దీని గురించి అసలు ప్రస్తావనే లేదు. అయినా, దాని గురించి మాట్లాడి మీరు పరిధి దాటి వ్యవహరించారు. గత ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనే మీ ధోరణికి ఇది నిదర్శనం. ఛత్తీసగఢ్‌తో 2014లో తెలంగాణ విద్యుత్తు కొనుగోలు ఒప్పందం (పీపీఏ) చేసుకుంది. ఆ ఏడాదే యూనిట్ రూ.4.94 చొప్పున తమిళనాడుబీ యూనిట్ రూ.4.33 చొప్పున కర్ణాటక పీపీఏ చేసుకున్నాయి. తెలంగాణ మాత్రం యూనిట్ రూ.3.90కే కొంది. అయినా, తెలంగాణ ఎక్కువ ఖర్చు చేయాల్సి వచ్చిందని మీరు ఎలా వ్యాఖ్యానిస్తారు!? పీపీఏ కుదుర్చుకునే సమయంలో తాము మార్వా విద్యుత్తు కేంద్రం నుంచి కరెంటు ఇస్తామని ఛత్తీసగఢ్ ప్రభుత్వం స్పష్టం చేసింది. మార్వా విద్యుత్తు కొనుగోలుకు పీపీఏ చేసుకోవడం జరిగింది. ఎంఓయూలోనే అప్‌కమింగ్ మార్వా ప్రాజెక్టు అని స్పష్టంగా ఉంది. అయినా, మార్వా ప్లాంటే ఉనికిలో లేదన్నట్లు మీరు ఎలా మాట్లాడతారు!? పీపీఏలన్నీ ప్లాంట్ల నిర్మాణం ప్రారంభించడానికి ముందే జరుగుతాయన్న వాస్తవాన్ని విస్మరించి మాట్లాడడం అత్యంత దురదృష్టకరం. రాజకీయ కక్షతో నన్ను, అప్పటి మా ప్రభుత్వాన్ని అప్రతిష్ఠ పాల్జేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కరెంటు కోసం అంగలార్చిన తెలంగాణలో అన్ని రంగాలకూ 24 గంటల నాణ్యమైన కరెంటును మేం ఇచ్చాం. దీనిని తక్కువ చేసి చూపించడానికి ప్రస్తుత ప్రభుత్వం ప్రయత్నించడమే అత్యంత దురదృష్టకరం అనుకుంటే.. కమిషన్ చైర్మన్‌గా ఉన్న మీరు విలేకరుల సమావేశంలో ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం బాధాకరం. విచారణ కమిషన్ సంప్రదాయాలకు విరుద్ధంగా, విచారణ పూర్తి కాకముందే విలేకరుల సమావేశం నిర్వహించారు. విచారణ బాధ్యతలు స్వీకరించిన తర్వాత మీరు చేసిన ఏ వ్యాఖ్యను గమనించినా మీరు గత ప్రభుత్వానికి వ్యతిరేకంగా నివేదిక ఇవ్వాలన్న అభిప్రాయంతోనే మాట్లాడుతున్నట్లు స్పష్టమవుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు విద్యుత్ రంగం అత్యంత సంక్లిష్ట పరిస్థితుల్లో ఉంది. అప్పట్లో రాష్ట్ర స్థాపిత విద్యుత్ సామర్థ్యం 7778 మెగావాట్లు. ఆ తర్వాత తీసుకున్న నిర్ణయాలతో అది 20 వేల మెగావాట్లకు చేరింది. అన్ని రంగాలకు 24 గంటలపాటు కరెంట్ ఇచ్చే ఏకైక రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. 2014లో తెలంగాణ విద్యుత్ వినియోగం 1,196 యూనిట్లు కాగా... పదేళ్లలో 2,349 యూనిట్లకు చేరింది. ఈ విజయాలను ఆషామాషీగా సాధించలేదు.



## భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

(మొదటి పేజీ తరువాయి)..

అదనపు కలెక్టర్ నుంచి జగిత్యాల కలెక్టర్‌గా బదిలీ చేశారు. రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి బి. విజయేంద్రను మహబూబ్‌నగర్ కలెక్టర్‌గా, నాగర్‌కర్నూల్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్‌ను మంచిర్యాల కలెక్టర్‌గా, ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రతీక్‌జైన్‌ను వికారాబాద్ కలెక్టర్‌గా, నల్లగొండ కలెక్టర్‌గా నారాయణరెడ్డిని, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ సురభిని వనపర్తి జిల్లా కలెక్టర్‌గా, తేజస్ నంద్‌లాల్‌ను సూర్యాపేట జిల్లా కలెక్టర్‌గా, వ్యవసాయ శాఖ సంయుక్త కార్యదర్శి సత్య శారదాదేవిని వరంగల్ జిల్లా కలెక్టర్‌గా, జగిత్యాల అదనపు కలెక్టర్ టీఎస్ దివాకరను ములుగు జిల్లా కలెక్టర్‌గా, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్‌ను నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

## మేడిగడ్డ కేసీఆర్ ప్రణాళికే

(మొదటి పేజీ తరువాయి)..

**నోటీసులిస్తే రావాల్సిందే :** విచారణకు రావాలని నోటీసులు ఇస్తే ఎవరైనా తప్పకుండా రావాల్సిందేనని జస్టిస్ పీసీ ఘోష్ వ్యాఖ్యానించారు. రాకుంటే ఏంచేయాలో తమకు తెలుసని చెప్పారు. ఈ విషయంలో తనకు అధికారాలు ఉన్నాయని గుర్తు చేశారు. అన్ని అఫిడవిట్లను పరిశీలించిన తర్వాతే సెంట్రల్ వాటర్ కమిషన్ అధికారులను పిలుస్తామని చెప్పారు. ఏఈఈ, డీఈఈలను విచారించాలా ? వద్దా ? అన్నది తర్వాత ఆలోచిస్తామని చెప్పారు. ప్రస్తుతానికి ఇంజినీర్లతో విచారణ పూర్తయిందన్నారు. వాళ్ల నుంచి అఫిడవిట్లు వచ్చాక ముందుకు వెళ్తామన్నారు. మొత్తం పది నుంచి 15 మందికి సబ్ కాంట్రాక్టులు ఇచ్చారనీ, వాటి వివరాలను సేకరించే పనిలో కమిషన్ నిమగ్నమైనట్లు సమాచారం.

## ప్రక్షాళన షురూ..

**భారీగా ఐఏఎస్‌ల బదిలీలు**

**20 మంది కలెక్టర్లకు స్థానచలనం**

(మొదటి పేజీ తరువాయి)..

రాష్ట్ర ప్రభుత్వం భారీ స్థాయిలో ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. 20 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేసి, వారి స్థానంలో కొత్త కలెక్టర్లను నియమించింది. నలుగురు అదనపు కలెక్టర్లకు కలెక్టర్లుగా పదోన్నతి కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన మొదట్లో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత సర్కార్ మళ్లీ పెత్త ఎత్తున ఐఏఎస్‌ల బదిలీలు చేపట్టింది. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్‌ను ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా, మంచిర్యాల జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌ను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌గా, ట్రాన్స్‌కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కుమార్ ఝాను రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్‌గా, అనురాగ్ జయంతిని కరీంనగర్ జిల్లా కలెక్టర్‌గా, నిర్మల్ కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్‌ను కామారెడ్డిజిల్లా కలెక్టర్‌గా, అక్కడ పని చేస్తున్న జితేష్ వి పాటిల్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా నియమించారు. వికారాబాద్ అదనపు కలెక్టర్ రాహుల్ శర్మకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా, హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు నారాయణపేట జిల్లా కలెక్టర్‌గా, అక్కడ పని చేస్తున్న కోయ శ్రీహర్షకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా పోస్టింగ్ ఇచ్చారు. పీ ప్రావీణ్యను వరంగల్ జిల్లా కలెక్టర్ నుంచి హన్మకొండ జిల్లా కలెక్టర్‌గా, సత్యప్రసాద్‌ను ఖమ్మం

# గోవుల అక్రమ రవాణాను అరికట్టాలి..

**బీజేవైఎం హవెలిఘనపూర్ మండల అధ్యక్షులు**

**కమ్మరి శ్రీకాంత్**

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు గోవుల అక్రమ రవాణాను అరికట్టలని బీజేవైఎం హవెలిఘనపూర్ మండల అధ్యక్షులు కమ్మరి శ్రీకాంత్ గారు,హవెలిఘనపూర్ SIకి గోహత్యలని ఆరికట్టాలని గోహత్య చట్టాలని అమలుపరచలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రీకాంత్ గారు మాట్లాడుతూ హిందూ మతం ప్రకారం ఒక్క గోమాత అంటే కోటి దేవతలతో సమానంగా పూజిస్తామని అలాంటి గోమాతలని చంపడం చాలా బాధాకరమని చెక్ పోస్ట్ లు కట్టుదిట్టడం చేయాలనీ,అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలనీ గోమాతలని కాపాడాలని గోరక్షణ చేసే గోరక్షకులపై దాడులు జరిపే వారిపై అక్రమ గో రవాణా చేసినవారు ఎవరైనా,కఠినచర్యలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో బీజేవైఎం మండల ప్రధానకార్యదర్శి బెస్త నరేష్ ,




బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు సతీష్ గౌడ్,సాయిబాబా బీజేవైఎం మండల నాయకులు పాల్గొన్నారు.

# భారత్, ఆసీస్ సూపర్8 సవాల్

**ఒకే గ్రూప్‌లో నిలిచిన అగ్ర జట్లు**

**న్యూయార్క్ :** ఐసీసీ టీ20 ప్రపంచకప్ రసవత్తరంగా మారుతుంది. గ్రూప్ దశ మ్యాచుల్లోనే ఊహాకందని ట్విస్ట్‌లు అభిమానులను షాక్‌కు గురి చేయగా.. సూపర్8లోనూ అంతకుమించిన పోటీ ఉండనుంది. నాలుగు గ్రూప్‌ల నుంచి ఇప్పటివరకు ఆరు జట్లు సూపర్8కు చేరుకున్నాయి. గ్రూప్-బి, గ్రూప్-డి నుంచి రెండో బెర్త్ ఖరారు కావాల్సి ఉంది. ఇంగ్లాండ్, బంగ్లాదేశ్ ఆ బెర్త్‌లను అందుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నాయి. జూన్ 17 వరకు గ్రూప్ దశ మ్యాచులు కొనసాగనుండగా.. జూన్ 19 నుంచి సిసలైన మజా అందించే సూపర్ 8 మ్యాచులు షురూ కానున్నాయి. ప్రీ టోర్నమెంట్ సీడింగ్‌తో ఏ జట్టు ఏ గ్రూప్‌లో ఉండనుందో ఇప్పటికే తేలిపోయింది.
గ్రూప్-1లో ఏ1, బీ2, సీ1, డీ2 ఉండనుండగా.. గ్రూప్-2లో ఏ2, బీ1, సీ2, డీ1 ఆడనున్నాయి. గ్రూప్-ఏలో భారత్‌కు ఏ1 సీడింగ్ లభించగా.. ఆస్ట్రేలియాకు గ్రూప్-బిలో బీ2 సీడింగ్ దక్కింది. దీంతో గ్రూప్-1లో భారత్, ఆస్ట్రేలియాతో పాటు అఫ్గనిస్థాన్ (సీ1) ఉండనుంది. గ్రూప్-డి నుంచి డీ2గా బంగ్లాదేశ్ అర్హత సాధించే అవకాశం ఉంది. భారత్ సూపర్8 వేటను అఫ్గనిస్థాన్‌తో మ్యాచ్‌తో మొదలెట్టనుంది. జూన్ 20న బ్రిడ్జ్‌టౌన్‌లో ఈ మ్యాచ్ షెడ్యూల్ చేశారు. జూన్ 22న బంగ్లాదేశ్ (అధికారికం కాదు)తో నార్త్‌సౌండ్‌లో ఆడనుంది. కీలక ఆస్ట్రేలియాతో సమరం జూన్ 24న గ్రాస్‌ఐలెట్‌లో జరుగనుంది. సూపర్8లో మూడు మ్యాచులను భారత్ ఆరు రోజుల వ్యవధిలో ఆడనుంది. గ్రూప్-1లో టాప్-2లో నిలిచిన జట్లు సెమీఫైనల్స్‌కు అర్హత సాధిస్తాయి. జూన్ 27న సెమీఫైనల్స్.. జూన్ 29న ఫైనల్ జరుగనుంది.

# వరుణుడి ఆట!

**భారత్, కెనడా మ్యాచ్ వర్షార్పణం**

**అవుట్‌ఫీల్డ్ తడిగా ఉండటమే కారణం**

**లాడర్‌హిల్ :** మొన్న శ్రీలంక, నేపాల్ మ్యాచ్.. నిన్న అమెరికా,ఐర్లాండ్ మ్యాచ్.. నేడు భారత్, కెనడా పోరు. లాడర్‌హిల్ స్టేడియంలో వర్షంతో రద్దుగా ముగిసిన మ్యాచులు ఇవి. ఫ్లోరిడాలో ఈ వారం వరదలతో కూడిన భారీ వర్షాలు ఉన్నాయి వాతావరణ శాఖ హెచ్చరించింది. శ్రీలంక, నేపాల్ మ్యాచ్‌తో పాటు అమెరికా, ఐర్లాండ్ మ్యాచ్ సమయంలోనూ వర్షం కురిసింది. కానీ భారత్, కెనడా మ్యాచ్‌కు పెద్దగా వర్షం అడ్డంకి లేకపోయినా.. ఆట సాధ్యపడలేదు. తడి అవుట్‌ఫీల్డ్ కారణంగా కనీసం టాస్ పడకుండానే మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు అంపైర్లు ప్రకటించారు. దీంతో గ్రూప్ దశను భారత్ మూడు విజయాలు, ఓ ఫలితం తేలని మ్యాచ్‌తో ముగించింది. గ్రూప్ దశ మ్యాచులను పూర్తిగా అమెరికాలో ఆడిన టీమ్ ఇండియా.. సూపర్ 8, నాకౌట్ మ్యాచుల కోసం వెస్టిండీస్ బయల్దేరనుంది.



**కనీసం కవర్లు లేవు**

భారత్, కెనడా మ్యాచ్ ఉదయం ఇక్కడ చిరుజల్లులతో కూడిన వర్షం కురిసింది. కానీ మ్యాచ్ ముంగిట, మ్యాచ్ షెడ్యూల్ సమయంలో పెద్దగా వర్షం లేదు. అయినా, శనివారం మ్యాచ్ సాగలేదు. అందుకు కారణంగా లాడర్‌హిల్ స్టేడియంలో సౌకర్యాల కొరత అనే చెప్పాలి. క్రికెట్‌ను ప్రపంచ కార్పొరేట్ రాజధాని అమెరికాకు ఘనంగా పరిచయం చేయాలని అనుకున్న ఐసీసీ.. అక్కడి స్టేడియాల్లో కనీస మౌళిక సదుపాయాలు కల్పించాలనే ఆలోచనకు దూరమైంది. లాడర్‌హిల్ స్టేడియంలో కనీస ప్రామాణిక డ్రైనేజీ వ్యవస్థ లేదు. సెంటర్ పిచ్ మినహా మైదానం కప్పి ఉచ్చేందుకు ఎటువంటి కవర్లు అందుబాటులో ఉంచలేదు. దీంతో వర్షం ఆగినా.. పిచ్ బాగానే ఉన్నప్పటికీ అవుట్‌ఫీల్డ్ ప్రమాదకరంగా ఉండటంతో మ్యాచ్ నిర్వహణ సాధ్యపడలేదు. పిచ్‌ను తనిఖీ చేసేందుకు రెండు సార్లు మైదానంలో అడుగుపెట్టిన ఫీల్డ్ అంపైర్లు.. అవుట్‌ఫీల్డ్‌పై పూర్తి అసంతృప్తి వ్యక్తం చేశారు. కెనడా సూపర్8 ఆశలు ఇప్పటికే ఆవిరి కావటం, భారత్ సూపర్8 బెర్త్‌ను కైవసం చేసుకోవటంతో ఇరు జట్లు సైతం ప్రమాదకర అవుట్‌ఫీల్డ్‌పై ఆడేందుకు నిరాకరించాయి. దీంతో భారత కాలమానం ప్రకారం రాత్రి 9 గంటలకు మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు అంపైర్లు అధికారికంగా ప్రకటించారు.

# పోడుభూముల పంపిణీపై సమగ్ర నివేదిక

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అనర్హులకు పోడు భూము ల కేటాయింపు జరిగిన విషయం తమ దృష్టికి వచ్చిందని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధ ర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పోడు భూముల పంపిణీపై సమగ్ర నివేదికను సమర్పించాలని అటవీశాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. పోడు రైతుల ప్రయోజనాలు దెబ్బతినకుండా, వారి ఉపాధికి భంగం కలగకుండా అటవీశాఖ మార్గదర్శకాలను అనుసరిస్తూ పో డు భూముల రక్షణకు కృషి చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అదే సమయంలో పోడు భూముల్లో సాగుచేసుకుంటున్న రైతు కు టుంబాలు సున్నితమైన పరిస్థితుల్లో అటవీశాఖ అధికారులకు ఎలాంటి హానీ తలపెట్టవద్దని, క్రమశిక్షణా చర్యలకు గురికావద్దని సూచించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యం లో పోడు భూముల సమస్యలపై శనివారం సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వాణి ప్రసాద్, అడిషనల్ సెక్రటరీ ప్రశాంతి, డిప్యూటీ సెక్రటరీ శ్రీలక్ష్మి, పిసిసిఎఫ్ డోబ్రియాల్, సిసిఎఫ్‌లు భీమా నాయక్, ప్రభాకర్, డిఎఫ్ఓలు రాహుల్ కిషన్ యాదవ్, కిష్టాగౌడ్, సిద్దార్థ్ విక్రంసింగ్, విశాల్, నీరజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో మంత్రి సురేఖ మాట్లాడుతూ పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతుల హక్కులను కాపాడడంలోనూ, అటవీశాఖ భూములను కాపాడే విధులను నిర్వర్తిస్తున్న అటవీ అధికారులకు రక్షణ కల్పించడంలోనూ ప్రభుత్వం ఎంతో సమన్వయంతో ముందుకు సాగుతున్నదని పేర్కొన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి కొన్నేళ్ళుగా పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతు కుటుంబాల విషయంలో ఎలాంటి ఇబ్బంది లేదని, వ్యవసాయం పేరుతో మార్గదర్శకాలకు, చట్టాలకు విరుద్ధంగా కొత్తగా పోడు భూములను ఆధీనంలోకి తీసుకున్నట్లైతే కఠినచర్యలు చేపట్టాల్సి వస్తుందని మంత్రి హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా మోపాల్ మండలం కాల్పోల్ గ్రామంలో ఎఫ్ఆర్ఓ, సెక్షన్ ఆఫీసర్, బీట్ ఆఫీసర్లపై శుక్రవారం గిరిజనులు చేసిన దాడిని మంత్రి సురేఖ ప్రస్తావించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు ఎంత ప్రాధాన్యత ఇస్తామో, రాష్ట్ర అటవీ సంపద, సహజ వనరుల పరిరక్షణకు అంతే ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం వెదకాలని మంత్రి సీతక్క నాతో పలుమార్లు ప్రస్తావించారని తెలిపారు. పోడు భూముల విషయంలో అటవీశాఖకు, రైతులకు మధ్య జరుగుతున్న సంఘర్షణలను నివారించేలా చర్యలు చేపట్టాలని, మార్గదర్శకాలు రూపొందించాలని కోరుతూ వచ్చారని వివరించారు. వీరి మధ్య జరిగే సంఘర్షణలతో ప్రభుత్వానికి మచ్చ రావద్దనే ఆలోచనతో ఈ సమస్యలకు పరిష్కారం వెదికేందుకు ప్రాథమికంగా నేడు సమావేశమైనట్లు స్పష్టం చేశారు. ఏళ్ళుగా కొనసాగుతున్న పోడు భూముల చిక్కు సమస్యను పరిష్కారం కనుగొనేందుకు ఈ సమావేశాన్ని ప్రాథమిక సమావేశంగా భావిస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు.

పోడు సమస్యల్లో భాగంగా ఫైరింగ్‌కు దిగొద్దుః మంత్రి సీతక్క

పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క మాట్లాడుతూ తాను ప్రతిపక్షంలో ఉన్నా, అధికార పక్షంలో ఉన్నా పోడు భూములపై వివాదాలను చూస్తూనే ఉన్నానని మంత్రి సీతక్క అన్నారు. అటవీ ప్రాంతాల్లో కొత్తగా వెలుస్తున్న గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి అటవీశాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసినా, ఏళ్ళుగా కొనసాగుతున్న గ్రామాల్లో అభివృద్ధి పనులను కొనసాగించేలా అధికారులకు ఆదేశాలివ్వాలని మంత్రి కొండా సురేఖను మంత్రి సీతక్క కోరారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, పథకాల అమలులో అటవీశాఖ మార్గదర్శకాలు ప్రతిబంధకాలుగా మారుతున్న నేపథ్యంలో ఈ దిశగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సమావేశాల్లో పోడు భూముల సమస్యను లేవనెత్తి, కచ్చితమైన పరిష్కారాన్ని రాబట్టేలా చర్యలు చేపట్టాలని కోరారు. పోడు భూములను సాగు చేసుకుంటున్న రైతుల విషయంలో అటవీశాఖ అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సీతక్క సూచించారు. అటవీ భూములను కాపాడుకుంటూనే, పోడు రైతులకు ప్రయోజనం కలిగేలా పోడు భూముల్లో ఉద్యానవన శాఖ మొక్కల పెంపకం వంటి కార్యక్రమాలు చేపట్టి వారికి ప్రయోజనాలను కలిగించాలని సూచించారు.